నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

- శిథిలావస్థకు చేరుతున్న భవనాలు
- కొద్దిపాటి మరమ్మతులు చేస్తే వినియోగంలోకి..
- పట్టించుకోని అధికారులు

రామన్నపేట : ప్రజల అవసరాల కోసం నిర్మించిన పలు ప్రభుత్వ భవనాలు నిరుపయోగంగా మారుతున్నాయి. వాటి ఆలనా పాలన కరువవడంతో భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. మండలంలో ఇలాంటి భవనాలు పదుల సంఖ్యలో దర్శనమిస్తున్నాయి. వీటికి కొద్దిపాటి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకువచ్చే అవకాశం ఉన్నా వేలకు వేలు వెచ్చిం చి అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలను నిర్వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. పాత నియోజకవర్గ కేంద్రమైన రామన్నపేటలో పలు ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ కోసం అప్పట్లో సొంత భవనాలను నిర్మించారు. 2009లో నియోజకవర్గం రద్దవడంతో ప్రభుత్వ కార్యాలయాలను ఇతర చోట్లకు తరలించారు. దీంతో ఆ భవనాలు నిరుపయోగంగా మారాయి. ఇందులో కొమ్మాయిగూడెం రోడ్డులో గల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ కార్యాలయం, గోదాం, మైనార్టీ కాలనీలో నిర్మించిన ఉర్దూమీడియం పాఠశాల భవనం, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని హౌసింగ్ కార్యాలయం, పాత మండల పరిషత్ కార్యాలయ భవనాలు ఉన్నాయి. వాటిలో కొన్ని శిథిలదశకు చేరుకోగా మరికొన్ని భవనాలు మరమ్మతులు చేస్తే కొంతకాలం ఉపయోగపడే అవకాశం ఉంది.


నిరుపయోగంగా ఉన్న పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం


ఉర్దూ మీడియం పాఠశాల భవనం

అద్దె భవనాల్లో..

మండలంలో సొంత భవనాలు లేక పలు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఆర్ అండ్ బీ, ఎక్సైజ్, సబ్‌రిజిస్ట్రార్, సహాయ కార్మికశాఖ, సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, ఐసీడీఎస్ ప్రాజెక్టులను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాల్లో సరైన వసతులు లేక ఉద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయితే మండలంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను అలాగే వదిలేయకుండా మరమ్మతులు చేసి వినియోగించాలని పలువురు కోరుతున్నారు. అలాగే వదిలేస్తే శిథిలమడం తప్పా ఏ మాత్రం ఉపయోగపడవని...లక్షల ప్రజాధనం వృథా అవుతుందని పలువురు వాపోతున్నారు. శిథిలదశలో మరికొన్ని ప్రభుత్వ భవనాల స్థానంలో కొత్త భవనాలను నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి



నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలి. పూర్తిగా శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చి వేసి కొత్త భవనాలు నిర్మించాలి. ప్రభుత్వ భవనాలను పట్టించుకోకుండా అద్దె భవనాల కోసం వేలల్లో ఖర్చు చేయడం వల్ల ప్రజా ధనం వృథా అవుతుంది.

– బొడ్డుపల్లి వెంకటేశం, సీపీఎం మండలకార్యదర్శి

దాతల సాయం కోసం ఎదురుచూపు

- మౌంటెన్ బైక్ సైక్లింగ్ చాంపియన్ షిప్‌కు ఎంపికైన రాజాపేట మండల వాసి
- పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక ఇబ్బందులు
- దాతలు సహకరించాలని వేడుకోలు

రాజాపేట: మండలంలోని పుట్టగూడెం తండాకు చెందిన భూక్యా ప్రసాద్ నాయక్ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ప్రసాద్ చిన్నతనంలోనే అతడి తల్లిదండ్రులు మృతి చెందారు. హాస్టల్ ఉంటూ కేలో ఇండియా అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. ఇటీవల జరిగిన 9వ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనగా 6 కిలోమీటర్ల రేస్‌లో సిల్వర్ మెడల్, 10 కిలోమీటర్ల రేస్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు. అంతేకాకుండా మౌంటెన్ బైక్ సైక్లింగ్ చాంపియన్ షిప్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 28 నుంచి 31 వరకు హర్యానాలో జరిగే పోటీలకు తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కోచ్ సంజీవ్ తెలిపారు. సైక్లింగ్‌కు సైకిల్, షూస్, జెర్సీ, హెల్మెట్ వంటి వాటికోసం రూ.2 లక్షల వరకు అవసరం కానున్నాయని, దాతలు సహకారం అందిస్తే తన లక్ష్యం చేరుకుంటానని ప్రసాద్ ఆశిస్తున్నాడు.


భూక్యా ప్రసాద్‌కు ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాంజీ నాయక్

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో వేధిస్తున్న లో ఓల్టేజీ సమస్యను గ్రామస్తులు ఇటీవల ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య దృష్టి తీసుకెళ్లారు. కాగా మంగళవారం గ్రామంలో నూతనంగా 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ సాదు సాయిదీప్, రామిడి జంగారెడ్డి, జీఎల్ఎం కృష్ణ, శ్రీహరి, సత్తిరెడ్డి, మల్లారెడ్డి, మౌలాన పాష ఉన్నారు.

హామీలు అమలు చేయాలి

చౌటుప్పల్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో యువజన రంగాలకు అధిక నిధులు కేటాయించాలని కోరుతూ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు తీగుళ్ల శ్రీనివాస్, బోదాసు నరేష్, దోనూరి శ్రావణ్, పోలేపల్లి మల్లేష్, బాలెం సాయిచరణ్, సురేష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

రాఘవపురంలో బెల్టు షాపులు బంద్ చేయాలని తీర్మానం

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం గ్రామంలో బెల్టు షాపులు మూసివేయాలని గ్రామస్తులు తీర్మానించారు. రాఘవాపురం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామస్తులంతా సమావేశం నిర్వహించి గ్రామంలో బెల్టు షాపులు బంద్ చేయాలని ఏక గ్రీవ తీర్మానం చేశారు. గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే రూ. 25వేల జరిమానా విధించనున్నట్లు తెలిపారు. మద్యం అమ్మడం చూసి పట్టుకున్నా, సమాచారం ఇచ్చినా వారికి రూ.5 వేలు బహుమతిగా అందిస్తామని తెలిపారు.

రేపు లింగబస్వేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయ హుండీలను ఈ నెల 13న లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న నాయకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పద్మశాలి కాలనీకి చెందిన రేగోటి మణెమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.38 వేల చెక్కును మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గుండు శ్రీను, వంగరి రాములు, సత్యనారాయణ, నర్సింహ పాల్గొన్నారు.

కళ్లద్దాలు అందజేత


కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ

రామన్నపేట : మండలంలోని జనంపల్లి బాలికల గురుకుల పాఠశాలలో కళ్లద్దాలు అవసరమైన వారికి మంగళవారం ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హేమలత, డాక్టర్లు శ్రీకాంత్, సనోబర్, సయూద, ఫార్మసిస్ట్ కల్యాణి, ఏఎన్ఎం శ్వేత తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గీతా యజ్ఞం


గీతా యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామంలో మంగళవారం వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీమద్భగవద్గీతా యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హరేరామ హరేకృష్ణ భక్తబృందం అధ్యక్షుడు చెడిదీపు సత్యనారాయణ, ఆలయ అర్చకులు కృష్ణ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోగ దివాకర్, పెంట దయాకర్, ఇప్ప నరేందర్, బోగ వసంత, నిర్మల, చెదిదీపు శ్రావణి, మాజీ ఎంపీటీసీ బోగ హరినాథ్, గ్రామస్తులు జెల్ల వీరయ్య, బోగ నాగరాజు, ఎడ్ల ఇంద్రారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు ఆహ్వానం


ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డితో ఆలయ కమిటీ సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 14న నిర్వహించనున్న స్వామి వారి కల్యాణానికి రావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో దేవాలయకమిటీ చైర్మన్ అంకం వినోద్, మాజీ కౌన్సిలర్ మోటె రజిత రాజు, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్, దేవాలయ ధర్మకర్తలు మోటె మహేష్, చేరాల సుధీర్, వేశాల మురళి, కూరపాటి బాబు, పాపని ముత్యాలు, కుసుమ వెంకటేశం, చేరాల మహేందర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి..

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ నూతన పాలకవర్గం సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. శ్రీరామనవమి వేడుకలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బొబ్బిళ్ల మురళి, ధర్మకర్తలు గుర్రం వెంకటేశం, కాంసెట్టి చంద్రశేఖర్, తూర్పాటి నర్సింహ, వర్కాల వెన్నెలరవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఎం పోరుబాట

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో మంగళవారం సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తిమ్మాపురం క్రాస్ రోడ్డు నుంచి మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ సెంటర్ మీదుగా సబ్ స్టేషన్ వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, గోవర్ధన్, సత్తయ్య, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, బుగ్గరాములు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : కనుముకులలో అధ్వానంగా ఉన్న రోడ్డును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలో మంగళవారం సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో ఉన్న ఆశగాని కుంట వద్ద కోతకు గురైన రోడ్డు, గ్రామం నుంచి జిబ్లక్‌పల్లికి వెళ్లే మార్గంలో ప్రమాదకరంగా మారిన కల్వర్టును పరిశీలించారు. గతంలో బ్రిడ్జీ నిర్మాణానికి నిధులు మంజూరై శంకుస్థాపన చేసిన నేటికి పనులు చేపట్టలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యుడు నర్సింహ, మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మంచాల మధు, జంగయ్య, జంగారెడ్డి, జనార్దన్ రెడ్డి, భూపాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి, నర్సిరెడ్డి, సాయిరెడ్డి, సూరమ్మ, అమురమ్మ, సుగుణమ్మ, శోభ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

ఆత్మకూరు(ఎం): వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి ఎం. రాజారామ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాగునీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జె. రాములు నాయక్, ఎంఈఓ కె. మహాదేవరెడ్డి, ఎంపీఓ లోకేశ్వర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మొహర్‌సాయి, సీడీపీఓ జోత్స్న, ఏపీఓ రమేష్, ఏపీఎం పక్కీరయ్య, వైద్యాధికారి వంశీకృష్ణ, ఏఓ పూజ పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం) : సమావేశంలో పాల్గొన్న అధికారులు

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

రాజాపేట : అధికారులు సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేకాధికారి శాంతి నిర్మల అన్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఎల్ఆర్ఎస్ మార్చి 31 వరకు గడువు లోపు చెల్లించినవారికి మాత్రమే 25 శాతం సబ్సిడి వర్తిసుదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగవేణి, ఇన్‌చార్జి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన

భువనగిరిటౌన్ : ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండానే పోటీ పరీక్షల ఫలితాలను ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్షకు బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్‌గౌడ్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనాగం పాండు, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, దుబ్బ రామకృష్ణ, నల్ల చంద్రస్వామి, ఇటుకల దేవేందర్, దుబ్బ దానయ్య, బట్టు మహేందర్ పాల్గొన్నారు.

రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం


మల్లాపురంలో ఎండిపోయిన వరి పొలాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట రూరల్ : రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య విమర్శించారు. మండలంలోని మల్లాపురం గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని ప్రజలకు అందజేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చల్లూరి స్వామి, కిష్టయ్య, కర్రె చంద్రశేఖర్, ఒగ్గు మల్లేష్, భిక్షపతి, శేఖర్, శ్రీధర్, క్రిష్ణ, వీరస్వామి, మల్లయ్య, శ్రీశైలం, రాజయ్య పాల్గొన్నారు.

మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే


చేపల మార్కెట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని పెద్దచెరువు కట్ట వద్ద మున్సిపల్ నిధులతో నూతనంగా నిర్మించిన చేపల మార్కెట్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుర్రం కవితా లక్ష్మీనర్సింహా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమలావెంకటేశ్వర్లు, రైతు సేవా సహకార సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అవిశెట్టి అవిలుమల్లు, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, బి.కళ్యాణ్‌చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరి ఐలమ్మకు నివాళి

మున్సిపల్ కేంద్రానికి చెందిన తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకురాలు కందుకూరి ఐలమ్మ (96) మంగళవారం మృతి చెందింది. ఐలమ్మ మృతదేహాన్ని ఎమ్మెల్యే సామేల్ సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమలావెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, బాలరాజు గౌడ్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, నాగార్జున్‌రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత


పూజలు చేస్తున్న మాజీ జెడ్పీ చైర్మెన్ సందీప్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్

బొమ్మలరామారం : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. మండలంలోని రామస్వామి తండాలో మంగళవారం వీరన్న భద్రకాళీ మాత ఉత్సవాలు, ప్యారారంలో భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలగొని వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాచ్యా నాయక్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, నవీన్ గౌడ్, రాజన్ నాయక్, వెంకటేష్ నాయక్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం

భువనగిరి : కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ యశోద, శిల్పిని, ప్రోగ్రాం ఆఫీసర్లు సాయిశోభ, వీణలతో పాటు మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగా ల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు వసంత, సత్యవతి, అంజయ్య, డిప్యూటీ డెమో సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న మహిళా ఉద్యోగులు

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి


గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోదా

భూదాన్‌పోచంపల్లి : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోదా అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమె తల్లి పెద్దనాగమ్మ జ్ఞాపకార్థం గర్భిణులకు పౌష్టికాహార కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులు ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు, పప్పు దినుసులు ఉన్న సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి శ్రీవాణి, సీహెచ్ఓ పోతారెడ్డి, చౌటుప్పల్ డివిజన్ హెల్త్ ఆఫీసర్ వసంత, సూపర్‌వైజర్ అరుంధతి, రంజిత, ఆరోగ్యకార్యకర్త అనురాధ పలువురు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పాల డెయిరీపై చర్య తీసుకోవాలి

చౌటుప్పల్ రూరల్: పాల క్లినింగ్ కోసం వాడే రసాయనాలను భూమిలోకి వదులుతున్న మండలంలోని తుప్రాన్‌పేట గ్రామ పరిధిలోని వల్లభ పాల డెయిరీపై చర్య తీసుకోవాలని మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాల డెయిరీ ఎదుట పలువురు గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. పాల డెయిరీ వదులుతున్న వ్యర్థాలతో భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, వెంకటేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆలేరురూరల్ : పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్‌చేరస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ కొలనుపాకలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పక్కన ఉన్న సర్వే నంబర్ గల 8లో గల ప్రభుత్వ భూమిలో రెండు ఎకరాలను ప్లాట్లుగా చేసి పేద ప్రజలకు, కళాకారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చౌడబోయిన రవి, గ్రామ కార్యదర్శి పొన్నబోయిన రవి, పోతు ప్రవీణ్, సంపత్, కవిత, శ్యామల, శ్రీనివాస్, ఎల్లమ్మ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో ఇళ్లు, ఇంటి స్థలాలు లేక నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేదలందరినీ ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమావేశంలో కోడె బాల్‌నర్సింహ, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, వడ్డేపల్లి యాదగిరి, పొన్నమోని కృష్ణ, గూడూరు రాంరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పంట పొలాల పరిశీలన

రాజాపేట : మండలంలోని కుర్రారం గ్రామంలో ఎండిపోయిన పంటపొలాలను మంగళవారం సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం మాట్లాడుతూ మండలానికి సాగునీరు లేక భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటపొలాలు ఎండిపోతున్నాయని ఆవేదనం వ్యక్తం చేశారు. మండలంలోని గొలుసుకట్టు చెరువులను గోదావరి జలాలతో నింపాలని కోరారు. పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద ఐలయ్య, పెంటపర్తి రవిందర్‌రెడ్డి, జూకంటి రజినికాంత్, నంద వీరేషం, రావుల నరేష్, ఎర్రగుంట సంజీవ, జంగ అంజయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

రాజాపేట : వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని ఎస్ఐ అనిల్‌కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. మండలంలోని నెమిల క్రాసింగ్ వద్ద డీబీఎల్ ఆటో మొబైల్ యజమాని దొంకెన సంపత్ గౌడ్ తన తల్లి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చలివేంద్రాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూర్గు శేఖర్‌రెడ్డి, మాయకోటి రాజు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ

రంజాన్ కానుకలు, ఇఫ్తార్ విందు ఇవ్వాలని వినతి

భువనగిరిటౌన్ : గత ప్రభుత్వం రంజాన్ మాసంలో ముస్లింలకు ఇచ్చిన రంజాన్ కానుకలు, ఇఫ్తార్ విందులను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఏఓ జగన్‌మోహన్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, కుశంగల రాజు, తాడం రాజశేఖర్, బర్రె రమేష్, తుమ్మల పాండు, బబ్లు, ఇస్మాయిల్, సైదులు, గడ్డంయాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎల్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలని ధర్నా

చౌటుప్పల్ : నూతన ఎల్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు పేరేపల్లి స్వామిగౌడ్ మాట్లాడుతూ 2022 సంవత్సరం కన్నా ముందు జరిగిన డాక్యుమెంట్లను ఎల్ఆర్ఎస్ లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. 2022తర్వాత జరిగిన లే-అవుట్లకు సంబంధించిన ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును మార్చి 31నుంచి డిసెంబర్ 31వరకు పొడిగించాలన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం లేకుండా రిజిస్ట్రేషన్లు చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఎలాంటి సమాచారం లేకుండా, అవగాహన కల్పించకుండా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలన్నారు. అనంతరం సబ్‌రిజిస్ట్రార్ సందీప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేతరాజు శేఖర్, గోసుల సోమయ్య, ఎండి.చాంద్‌పాషా, రషీద్, కొయ్యడ గాలయ్య, అంజయ్య, కత్తుల యాదయ్య, అంజయ్య, అనంతుల నర్సింహ, గోపాల్, జెట్టి కృష్ణయ్య పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయడంలో విఫలం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పెండింగ్‌లో ఉన్న 10శాతం పనులను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15నెలలు గడుస్తున్న పూర్తి చేయలేకపోయిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. యాదగిరి ఆలయ ఈఓ భాస్కర్‌రావు ను ప్రశ్నిస్తే.. కాంగ్రెస్ నాయకులు ఎందుకు మద్దతు తెలుపుతున్నారని ప్రశ్నించారు. సమావేశంలో యూత్ పట్టణ అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్‌యాదవ్, నాయకులు కవిడే మహేందర్, గడ్డం చంద్రం, పవన్‌కుమార్, నర్సింహారెడ్డి, వీరేశం శారాజీ రాజేష్, ఉపేందర్ నాయక్, బండి వాసు పాల్గొన్నారు.

తపాలా సేవలు వినియోగించుకోవాలి


బీమా పాలసీ చేస్తున్న తపాలా ఉద్యోగులు

భూదాన్‌పోచంపల్లి : తపాలా సేవలను వినియోగించుకోవాలని ఐపీపీబీ మేనేజర్ సంతోష్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పాలసీ మేళా నిర్వహించారు. కార్యక్రమంలో పోచంపల్లి సబ్‌బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ వెంకన్న, బీపీఎంలు కరగళ్ల కుమార్, కేజీయా, మిర్యాల భానుకుమార్, ఏబీపీఎంలు కొమ్ము లక్ష్మణ్, సీతారాములు, లక్ష్మయ్య, భాను తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం డిజిటల్ లావాదేవీలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారి విష్ణువర్ధన్‌నాయక్, బ్రాంచి మేనేజర్ ఆదిత్య, సిబ్బంది పాల్గొన్నారు.

అదుపుతప్పి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన కారు


అదుపుతప్పిన కారు

మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో గుండాలకు వెళ్లే రహదారిలో జామచెట్లబావి క్రాస్ రోడ్డు మంగళవారం సాయంత్రం అతివేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. కారులో జనగామ జిల్లాకు చెందిన ఒగ్గుకథ కళాకారుడు ఉన్నట్లు సమాచారం. గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

భువనగిరి : ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సైదాం సంధ్య, హైదరాబాద్‌లోని ఉప్పల్‌కు చెందిన రాయాల నరసింహ ఇటీవల భువనగిరికి వచ్చి తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. బాధితులు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీఈఐఆర్ యాప్‌ను ఉపయోగించి సెల్‌ఫోన్‌లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆట్టి సెల్‌ఫోన్‌లను రూరల్ ఎస్సై సంతోష్‌కుమార్ మంగళవారం బాధితులకు అందజేశారు.